

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఇస్కాన్ సంస్థ సేవలు ఆదర్శప్రాయం

### -ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు4 ప్రభాతవార్త-విద్య** సమాజ శ్రేయస్సుకై ఇస్కాన్ సంస్థ చేస్తున్న సేవలు బావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక ఇస్కాన్ టెంపుల్‌లో విద్యార్దులకు నిర్వహించిన చిత్రలేకనం, ప్యాన్సీడ్రెస్ ,శోక్లపఠనం పోటీల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారుల్లో ఆద్యాత్మిక చింతన పెంపొందించేదుకు ఇస్కాన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అలగే ఈ పోటీలను పునఃప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆలయాన్ని సుందరనందన వనంగా నిర్వాహకులు తీర్ది దిద్దుతున్నారన్నారు. ఈ పోటీల్లో చిన్నారులు బారీ సంఖ్యలో పాల్గోనటం చూస్తుంటే సంతోషంగా ఉందని, వీరి మద్యలో రోజును గడిపితే తనకు కూడా బాల్యసృతులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న చాన్నారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని లీలలు, బోధనలను ప్రపంచానికి చాటిచెప్పి యెవతను ఆద్యాత్మిక మార్గంలో నడిపేందుకు ఇస్కాన్ పనిచేస్తుందన్నారు. ఇస్కాన్ సేవలను ముందుకు తీసుకువెల్లే అవసరం అందరిపై ఉందన్నారు. తోలుత ఆలయానికి చేరకున్న ఎంపీ విజయసాయిరెడ్డికి ఆలయ నిరా వ్వాహకులు డాక ్టర్ సుఖదేవ్‌స్వామి,రాజశేఖర్ దాస్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన శ్రీకృష్ణ, రుకి ్మణీ,సత్యభామ, గోపికల వేషదారణలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర పెట్రోలియం ట్రేడర్స్ అసోసియేషన్



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ పెట్రోలియం ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు కలిసి పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు పెట్రోలియం డీలర్స్‌కు సంబంధించి మార్జిన్ 2017 నుంచి పెండింగ్‌లో ఉందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రిని కోరారు. దీనికి సంబంధించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పి. శ్రీనివాసులును కలవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వారు ప్రూత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పేరం రవికుమార్, ఉపాధ్యక్షుడు పంచమర్తి శ్రీనివాస్, సభ్యులు వెంకట్రావ్, అవినాష్, చందు, ఉన్నారు.

## ప్రభుత్వ స్థలమేగా.. వేసేయ్ పాగా..!



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలు అక్రమార్కుల ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ స్థలమేగా ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎవరికి వారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖ అధికారుల్లో ఇసుమంతైనా స్పందన ఉండడం లేదు. ఫలితంగా ఎంతో విలువైన స్థలాలు కబ్జారాయుళ్ల గుప్పెట్లో నలుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అటువంటి ఆక్రమణలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చేపపిల్లల కేంద్రం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొంతమంది దర్జాగా ఆక్రమించుకుని విడతల వారీగా నిర్మాణాలు చేపడుతున్నారు. ముందుగా నాలుగు కర్రలు నాటి పైన ఒక తడిక వేస్తారు.. కొన్ని రోజులు పోయిన తర్వాత ప్రహరీగోడ నిర్మించుకుని దర్జాగా రేకులు వేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలు గురవుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నాసిరకం పనుల కారణంగానే జెన్‌కో యాష్ పాండ్‌కు గండి

**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**

**అధికారుల పర్యవేక్షణ లేకుండానే యాష్ పాండ్ కట్ట నిర్మాణం**

**శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా చర్యలు చేపడతాం**

**సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**ముత్తుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం పైనాపురం సమీపంలో ఏపీ జెన్ కో యాష్ పాండ్‌కు పడిన గండిని ఆదివారం సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గండి పడటానికి కారణాలు, పూడ్చేందుకు చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో మళ్లీ సమస్యలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన కార్యచరణపై జెన్‌కో ఇంజనీరిర్ అధికారులతో చర్చించారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు అధికారులతో సమీక్ష నిర్వహించి శాశ్వత చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఏపీ జెన్‌కో యాష్ పాండ్ కట్ట శనివారం తెగిపోయిందని సుమారు 300 ఎకరాల్లో బూడిదతో కూడిన నీరు చేరింది. దాదాపు 10 ఎకరాలో బూడిద మేట వేసింది. గత ప్రభుత్వ హాయంలో కట్ట నిర్మాణం నాణ్యతతో జరగలేదని స్థానికులు చెబుతున్నారు. 2020 - 22 మధ్యకాలంలో కరోనా సమయంలో ఈ కట్ట నిర్మాణం జరిగింది. ఆ సమయంలో అధికారులు పర్యవేక్షణ కూడా కరువైంది. నిర్ణీత ప్రమాణాల ప్రకారం గ్రావెల్, బంకమట్టి వాడక పోవడంతోనే ఈ పరిస్థితి వచినచందని భావిస్తున్నామన్నారు. సుమారు 250 ఎకరాల్లో అసలు పంటలు పెట్టలేని పరిస్థితి ఏర్పడి పైనాపురం, ముసునూరువారిపాలెం, వంకవిపూడి, ఆముదాలపాడు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పడిన గండిని యుద్ధప్రాతిపదికన పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. భవిష్యత్తులోనూ ఈ యాష్ పాండ్ ద్వారా వచ్చే బూడిదతో కూడిన నీటితో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. యాష్ పాండ్ నుంచి బకింగ్ హాం కెనాల్ వరకు కాంక్రీట్ కెనాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. కట్ట తెగిన కారణంగా పొలాల్లో వేసిన బూడిద మేటను తొలగించాలని జెన్‌కో అధికారులకు చెప్పారు. ఇప్పుడు మేట తొలగించినా రెండేళ్ల వరకు ఆ భూముల్లో పంట పండే అవకాశం లేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కలెక్టర్‌తో పాటు జెన్‌కో, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులు, పోర్టు నుంచి వెలువడుతున్న కారణంగా నేలటూరు, పైనాపురం పంచాయితీ పరిధిలోని ప్రజలు స్థానికంగా బతకలేని పరిస్థితి వచ్చిందన్నారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు 2018లో ధనలక్ష్మీపురం, మాదరాజు, గూడూరు వద్ద సుమారు రూ. 300 కోట్లతో ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఆ ఇళ్ల నిర్మాణాలను గాలికొదిలేశారు. ప్రజలు దుమ్ము, దూళితో కష్టాలు పడుతుంటే పట్టించుకోకుండా ఏసీ గదుల్లో గడపడానికి మనస్సు ఎలా వచ్చిందో అన్నారు. అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు మునిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, యానాటి శ్రీనివాసులు రెడ్డి, నేలటూరు ముసునూరు వారి పాలెం, పైనాపురం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనంను కలిసిన బిజెపి నేత కందుకూరి



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డిని బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ ఆదివారం కలిశారు. దుశ్సాలువతో సత్కరించి పూలబొకె అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కావలి నియోజకవర్గంలోని బిట్రగుంట రైల్వే అభివృద్ధి, నెల్లూరు జిల్లా అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలపై వారిద్దరు చర్చించుకున్నారు.

## ఆత్మకూరు అభివృద్ధికి పరుగులు - పూర్వ వైభవానికి కృషి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, ఆగస్ట్ 4, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో పరుగులు తీయించి పూర్వ వైభవానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి , ఆత్మకూరు శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఆదివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత మున్సిపల్ తాగునీటి శుది కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్అండ్‌బి అతిథిగృహంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు దిశనిర్దేశం చేసి పలు సూచనలు అందించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాల యంలో ఆత్మకూరు పట్టణాభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆత్మకూరు పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి పలు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. సుమారు పదేళ్ళ అనంతరం తన హయాంలో ఆత్మకూరును మున్సిపాల్టీగా మార్చి మంజూరు చేసిన మున్సిపల్ నూతన భవన కార్యాలయంలో మంత్రి హోదాలో సమీక్ష నిర్వహించడం తనకు చాలా ఆనందంగాను, గొప్ప మధురానుభూతిగాను ఉందన్నారు. తన హయాంలో ఆత్మకూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సుమారు 100కోట్ల రూపాయలతో తాగునీటి ప్రాజెక్టును రూపకల్పన చేసి ప్రతిరోజూ మంచినీటిని సరఫరా చేశామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం రెండు రోజులకు కూడా నీటిని ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసేలా 9.04కోట్ల అమృత నిధులతో తాగునీటి పథకానికి సంబంధించిన అభివృద్ధిపనులు త్వరలో మొదలవుతాయన్నారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు కూడా ఆదేశాలిచ్చామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ చొరవతో ఆత్మకూరు పట్టణంలో డ్రైన్‌లో పూడిక తీత పనులు 22.80లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. మురుగునీటిని శుభ్రం చేసేందుకు 5సీవేజ్ ప్రీటెంట్ ప్లాంట్ నిర్మాణానికి 3.18కోట్లు మంజూరయ్యాయన్నారు. మొత్తంగా 12.80కోట్ల రూపాయలతో ఆత్మకూరులో అభివృద్ధి పనులను త్వరలో మొదలు పెట్టేందుకు ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేస్తామన్నారు. ఆంజనేయస్వామి గుడి నుండి పట్టణంలోకి వచ్చే రహదారి వద్ద మహిళలు వాకింగ్ చేసుకునేందుకు వీలుగా వాకింగ్ ట్రాక్, డివైడర్లు, సెంటర్ లైటింగ్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రజలందరూ ఆనందపడేలా ఆత్మకూరు పట్టణంలో నాలుగు లైన్ల రహదారి విస్తరణకు చర్యలు చేపడతామన్నారు. ఇందుకు సంబంధించి ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టనున్నారన్నారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల కొనసాగుతున్నా సంగం ఐటిఐని త్వరలో నే సంగంలో ఏర్పాటు చేసేందుకు కొందరు దాతలు భవనాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని ఆమేరకు మండల కేంద్రమైన సంగంలోనే ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. నిధుల మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఏ అవకాశమున్నా ఆ అవకాశాన్ని ఆత్మకూరు అభివృద్ధి కోసమే వినియోగించడంపై ప్రధానలక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆనం పేర్కొన్నారు. ఆత్మకూరుతాలూకా ఆఫీస్, ఆర్‌డిఒ కార్యాలయ నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మున్సిపాల్టీ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలన్నారు. విజిటబుల్ మార్కెట్, ఫిష్‌మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను వినియోగంలోకి తీసుకు రావాలన్నారు.

**ఆత్మకూరుకు బిసి బాలికల గురుకుల పాఠశాల మంజూరు** ఆత్మకూరుకు బిసి బాలికల గురుకుల పాఠశాల మంజూరైనట్లు మంత్రి ఆనం వెల్లడించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో కూడా మాట్లాడామన్నారు. ఈ ఏడాది నుండి ఆత్మకూరులోని ఎపి గురుకుల పాఠశాల రెండవ ఫ్లోర్‌లో తాత్కాలికంగా బిసి గురుకుల పాఠశాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ప్రిన్స్‌పాల్‌ను కూడా నియమించినట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభం కాగానే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం 5 నుంచి 8వ తరగతి వరకు ప్రతి తరగతికి 40మంది వంతున 160మంది విద్యార్థులతో తరగతులను ప్రారంభిస్తారన్నారు. అనంతరం క్రమంగా ఇంటర్‌వరకు విద్యాబోధన జరుగుతుందన్నారు. బిసి గురుకుల పాఠశాల ఏర్పాటుకు సంబంధించి ఆత్మకూరులోని ఎపి గురుకుల పాఠశాలలోని భవనాలను మంత్రి ఆనం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులకు తమకు కంప్యూటర్లు అందించాలని,



సిబిఎస్ సిలబస్‌ను బోధించేందుకు ఉపాధ్యాయులనునియమించాలని, కాంపౌండ్‌వాల్ నిర్మించా లని వారు కోరారు. స్పందించిన ఆయనత్వరలో చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

**కొలగాని రామయ్య చౌల్ట్రీ ఆ క్రమాలపై చర్యలు** ఆత్మకూరు నడిబొడ్డులో ఉన్న కొలగాని రామయ్య చౌల్ట్రిని కొందరు కబ్జాచేసి దుకాణాలు , మిద్దెలు, ఇళ్ళు నిర్మించి ఉన్నారని వీటి తొలగింపుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం పేర్కొన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఈ చౌల్ట్రి సంబంధించిన రికార్డులను పరిశీలించామన్నారు. ఈ భూమిని ఆక్రమించిన నిజమైన పేదలను గుర్తించి వారికి వేరే ప్రదేశంలో స్థలాలు , ఇళ్ళు నిర్మించి ఇస్తామని, దుకాణాదారులను గుర్తించి వారికి షాపింగ్ రూములు కట్టించి గదులు కేటాయిస్తామన్నారు. కొందరు పెద్ద కుటుంబాల వారు ఈ స్థలాలను ఆక్రమించి నిర్మించిన మిద్దెలను కూడా తొలగిస్తామని ఆయన చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత, చైర్మెన్ గోపవరపు వెంకటరమణమ్మ, కమీషనర్ ఫజీలుల్లా , పబ్లిక్ హెల్త్ ఎస్ఇ గోపాల్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఇన్‌చార్జ్ మురళీకృష్ణ, జిల్లా బిసిసంక్షే మాధికారి వెంకటయ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా బీటీఏ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త** ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక నెల్లూరు నూతన జడ్పి సమావేశ మందిరంలో బిటిఏ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీటీఏ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మణిసుబ్బు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముందుగా బీటీఏ పతాకాన్ని ఆవిష్కరణ చేసి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు రావాలల్సినటువంటి అన్ని సౌకర్యాలను, సమస్యలను తీరుస్తామని వారు హామీ ఇచ్చారు. తర్వాత పూలే అంబేద్కర్ సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలంకరణ చేశారు. తర్వాత ఈ సమావేశానికి అతిధిగా విచ్చేసిన నెల్లూరు జిల్లా విద్యా శాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటు పడుతున్నటువంటి బిటిఏ సేవలను కొనియాడారు. విద్యా శాఖలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేసి విద్య వ్యవస్థను, సమాజాన్ని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను బహుకరించారు. కావలి మండల విద్యాశాఖ అధికారి గోవిందయ్య మాట్లాడుతూ బోధన టీచర్ అసోసియేషన్ జిల్లాలో అగ్రగామిగా పనిచేస్తుందని తెలిపారు. బీటీఏ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ 24 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల సంక్షేమంకోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి, రమేష్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా శాఖ తీసుకువచ్చిన కుటుంబ భరోసా పథకంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ 30 పైగా మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి జిల్లాలో అగ్రగామి సంఘంగా వెలుగొందుతుందని కొనియాడారు. రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుల సంక్షేమ కాకుండా పూలే అంబేద్కర్ సిద్ధాంత ప్రచారం కోసం కూడా పాటుపడుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ వెంటనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రావు, వ్యవస్థాపకులు ఫెర్డినాండ్, అదనపు ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, రామకృష్ణ, మనోజ్, లక్ష్మయ్య, మేరీ స్టెల్లా, రొట్టె వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున, బ్రహ్మయ్య, రఘు, భాస్కరయ్య, రియాజ్, పెంచలప్రసాద్, ఖాజారంతుల్ల, సురేష్, కృష్ణా, శ్రీనివాసులు, వెంకట సిద్ధార్ధ రామకృష్ణ, మాల్యాద్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవా కార్యక్రమాల నిర్వహణ స్ఫూర్తిదాయకం

**నెలూ ్లరు,ఆగస్టు4 ప్రభాతవార్త-విద్య** వృద్దులకు పెన్షన్స్ పంపిణీ,అన్నదాన కార్యక్రమాల వంటి సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తున్న ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ సేవలు స్పూర్తి_దాయకమని నారాయణ విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక అసోసియేషన్ కార్యాలయంలో వృద్దులకు పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.గత 18 ఏళ్లగా 70మందికి పైగా వృద్దులకు పెన్షన్స్ అందించటం అభినందనీయమని కొనియాడారు.నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్ష్య,కార్యదర్శులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలను మరిన్ని చేయ్యాలని పిలుపునిచ్చారు.తొలుత అసోసియేషన్ కార్యాలయానికి చేరుకున్న వేమిరెడ్డిని అసోసియేషన్ అధ్యక్షులు కొనగల్ల శోభన్‌బాబు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొనగళ్ల శోభన్‌బాబు, ప్రదాన కార్యదర్శి అరవేటతి వెంకట ఫణీంద్ర కుమార్, కోశాదికారి బోగనాధం సుబ్రహణ్యం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో వైద్యం అందక వ్యక్తి మృతి

### ఆరోగ్య కేంద్రం వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన



**సైదాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త** ఓ వ్యక్తికి నోట్లో నురుగు వచ్చి ఛాతినొప్పితో చికిత్స కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంకు వెళ్ళగా అక్కడ సకాలంలో వైద్యులు లేకపోవడంతో వైద్యం అందక ఆదివారం మృతి చెందాడు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆరోగ్య కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. మృతునికి సంబంధించిన బంధువుల వివరాల మేరకు.. సైదాపురం దళితవాడకు చెందిన మల్లారపు వీరరాఘవయ్య(49) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు ఆడ పిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో వీరరాఘవయ్యకు నోట్లో నుంచి నురుగు వస్తూ ఛాతిలో నొప్పి రావడంతో వెంటనే కూతవేటు దూరంలో ఉన్న సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తీసుకుని వచ్చారు. అయితే ఆరోగ్య కేంద్రంలో కేవలం స్టాఫ్ నర్సు శాలిని తప్ప వైద్యులు లేకపోవడంతో కనీసం ప్రథమ చికిత్స కూడా ఆయనకు చేయకుండానే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళండంటూ సలహా ఇవ్వడంతో వెంటనే వీరరాఘవయ్యను కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు వాహనంలో గూడూరుకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న దళితవాడ ప్రజలు ఇరు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఆరోగ్య కేంద్రానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. వీరరాఘవయ్యకు సైదాపురం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మెరుగైన చికిత్స అందించి ఉంటే మృతి చెందేవాడు కాదని, ఆయన మృతికి కారకులైన బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఆందోళన చేస్తూ అక్కడే భీష్మించారు. దీంతో విషయం తెలుసుకున్న సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని విచారణ చేశారు. ఆందోళన కారులతో



పాటు వైద్య సిబ్బంది శాలినితో కూడా జరిగిన సంఘటనపై వివరాలు సేకరించి ఈ విషయాన్ని రాపూరు సీఐ విజయకృష్ణకు వివరించారు. దీంతో సీఐ విజయకృష్ణ ఆందోళనకారులతో మాట్లాడారు. పేరుకే ప్రజలకు చికిత్స అందించేందుకు 24గంటలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అయినప్పటికి ఇక్కడ ఎప్పుడు వైద్యులు గాని, సిబ్బంది గాని అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. ఆదివారం అయితే కనీసం ఒక్కరూ కూడా కొన్ని సార్లు సిబ్బంది లేని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి వైద్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తాటిచెట్లపాళెం గ్రామంలో ఎమ్మెల్యే పరామర్శ



**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాటిచెట్లపాళెం గ్రామంలో ఆదివారం కాటంగారి శెట్టి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, స్థానిక నాయకులు, గ్రామకాపులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కె రన్



**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 3కె రన్ సెకండ్ ఎడిషన్ విజయవంతంగా నిర్వహించారు. వివిధ వయస్సుల కేటగిరిల వారీగా నిర్వహించిన 3కె రన్ సెకండ్ ఎడిషన్‌ను కావలి మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం జెండా ఊపి ప్రారంభించారు. బోగోలు అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కప్పురాళ్ళతిప్ప వరకు, అక్కడ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ పోటీలు జరిగాయి. పోటీల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఎఎస్ఐ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. అనంతరం విజేతలకు ముఖ్యఅతిధులుగా విచ్చేసిన వారు మెమొంటోలతో పాటు సర్టిఫికేట్లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షుడు కుందుర్తి శ్రీనివాసులు, అధ్యక్షులు యం.సర్జన్‌రాజ్, ఉపాధ్యక్షుడు ఆరోగ్యరాజ్, కార్యదర్శి జిలానీబాషా, కోశాధికారి జీవన్‌కుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచకట్టు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామానికి చెందిన నల్లూరి కిరణ్‌కుమార్, చైతన్యలక్ష్మీ దంపతుల కుమారులు మహవీర్, జై వీర్ పంచకట్టు వేడుకలు పట్టణంలోని ఎస్‌వీఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగాయి. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను అరికట్టాలి



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రస్తుతం సత్యం, అసత్యాల మీద పోరాటం జరుగు తుందని, బుద్ధిమంతులైన వారు ఏ పక్షంలో చేరాలో నిర్ణయిం చుకోవాలని యువత సభ్యులుగా చేరాలని శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను, చాంధస భావాలను అరికట్టాలని కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివకుమార్‌లు తెలిపారు. కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ప్లీనరీ (వార్షిక మధ్యంతర సమావేశం) ఆదివారం కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జెవివి పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆస్తికి వారసులు అయినంత ఈజీగా ఆశయాలకు వారసులు కాలేరన్నారు. ఏ కొద్ది మందికో పరిమితమైన శాస్త్ర విజ్ఞాన ఫలితాలను సామాన్య ప్రజలకు అందే విధంగా జెవివి సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు పాపిశెట్టి జానకిరాం, వేములపాటి మాధవ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, కందికట్టు నారాయణ, సి.కల్లయ్య, కార్యదర్శులు సి.శారద, షేక్ ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, గాదిరెడ్డి మురళీకృష్ణ, సభ్యులు రాయపాటి దిలీప్, షేక్ ఖాదర్‌బీ, దామిశెట్టి బాలసురేంద్ర, సిహెచ్.వెంకట్రామయ్య, మండవ వెంకట రమణయ్య, పి.భాస్కర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలదిన్నె గిరిజన కాలనీలోని గిరిజనులకు బిర్యానీ ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గిరిజన కాలనీలోని నిరుపేదలకు దాత అమరా స్వాములు సహకారంతో ఆదివారం బిర్యానీ ప్యాకెట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఘనీబాషా మాట్లాడారు. కావలి కొత్త బజారుకు చెందిన దాత పెద్దమ్మ స్వర్గీయ చీదెళ్ల సుశీలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరుపేదల ఆకలి తీర్చడం ఎంతైనా అభినందనీయమన్నారు. దాత అమరా స్వాములకు ధన్యవాదాలు తెలిపారు. లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య, సభ్యులు షేక్ చాంద్‌బాషా(పూల జానా), సయ్యద్ నౌషద్ ఆలి, సోమిశెట్టి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన జర్నలిస్ట్ కందికట్టు నారా యణ తండ్రి స్వర్గీయ కందికట్టు శంకరయ్య 16వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురే ంద్ర ద్వారా కావలి పట్టణ బాలకృ ష్ణారెడ్డి నగర్‌లోని నిరుపేదలకు ఆదివా రం భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ సంద ర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ జర్నలిస్ట్ కందికట్టు నారాయణ వారి ఇంట్లో వారికి శాశ్వితంగా దూరమైన పెద్దవారిని స్మరించుకుంటూ వారి పేరు మీద పేదలకు అన్నదానం చేయడాన్ని ఆనవాయితీగా పెట్టుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. అందులో భాగంగా వారి తండ్రి స్వర్గీయ కందికట్టు శంకరయ్య జ్ఞాపకార్థం పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా దాత కందికట్టు నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ఇందుకూరుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండలంలోని కుడితిపాలెం గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు సురేష్, చైర్మన్ దేవిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఎస్‌కే మెట్ట వెంకటరామిరెడ్డి, మెట్ట రామసుబ్బారెడ్డి, ఎస్‌కే సబ్జాన్, సిగ్నం రవి, దేవిరెడ్డి భానురెడ్డి, అప్పని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



**ఉలవపాడు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** శాఖా గ్రంధా ాల యంలో ఉలవపాడు ఆధ్వ ర్యంలో ఆదివారం విద్యార్థినీ, విద్యా ర్థులకు చదవడం మా కిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన పుస్తకాలను పఠనం చేసి తద్వారా వారు గ్రహించిన అంశాలను అక్కడే వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శాఖా గ్రంధాలయం నిర్వాహకులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉలవపాడు పరిసర ప్రాంతంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంధాలయాలకు పంపించి పుస్తక పఠనంపై మక్కువ పెంచేలా కృషి చేయాలని కోరారు. అనంతరం బుక్ డిపాజిట్ సెంటర్ అయినా చాకిచెర్లలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన కథల పుస్తకాలను చదివించడం జరిగిందని సుదర్శిరాణి తెలిపారు.



## పోలేరమ్మకు గ్రామ పొంగళ్ళు



**ఉలవపాడు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులో గ్రామస్తులు ఆదివారం ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోలేరమ్మకు పొంగళ్ళు పెట్టారు. గ్రామం నుంచి ఊరేగింపుగా పొంగళ్ళు నెత్తిన పెట్టుకొని మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ చేశారు. పిల్లలు, పెద్దలు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

## సుప్రీంకోర్టు నిర్ణయం పట్ల చిత్రపటాలకు పాలాభిషేకాలు



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీని వలన ఎస్సీ, వెనుకబడిన కులాలకు లబ్ది జరుగుతుందని ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ దళితవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్,మందా కృష్ణమాదిగఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చిత్రపటాలకు ఆ ప్రాంతంలో ఉన్న నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఇటువంటి తీర్పు వలన పేద, బడుగు వర్గాల నుంచి మాదిగ జాతి ఎంతో ముందుకు పోతుందని వారి ఉద్యోగ అవకాశాలు, చదువు విషయాల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు ఎన్నో అవకాశాలను ఈ తీర్పు కల్పించిందని, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కేక్‌ను కట్ చేశా. సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ జి ఉమావివిధ పార్టీల నాయకులు శ్రీహరి యాదవ్ , జి .రవీంద్ర , బి.సురేష్ , డి .మధు, ఐ.మోహన్ , ఎ. శ్రీనయ్య, ఇ.పోలయ్య తదితరులు ఉన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన మోషే



**కందుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 2019 సంవత్సరంలో ప్రభుత్వాన్ని కోల్పోయిన తర్వాత పార్టీకి అండగా నిలిచి 2024లో అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పార్టీ ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో అవకాశం లభించేలా చూడాలని కోరుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని మాగుంట లేఅవుట్‌లో గల క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నట్లు తెలిసిందని దానికి సంబంధించి నెల్లూరు పార్లమెంటు పరిధిలో నా వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు మోషే మీడియాకు సమాచారం ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో మోషేతో పాటు కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ సభ్యులు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్ పరిధిలోని పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కడెం రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణా రెడ్డి, కోశాధికారి సురేష్ ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో అందరు ఒక మొక్కను నాటాలి !



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని విశ్వోదయ మైత్రి బృంద సభ్యులు పిలుపునిచ్చారు. విశ్వోదయ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణ శివార్లలోని మద్దూరుపాడు గ్రామంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. 'అమ్మ పేరుతో ఓ మొక్క కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 1981 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు కలిసి ఆనందంగా గడిపారు. 31 వేల మొక్కలు నాటాలన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంకల్పానికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ బృందం సభ్యుడు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, కల్పాకం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ రామమూర్తి, డాక్టర్ దూబగుంట రవికుమార్, పెరమన సాయిబాబా, రోశిరెడ్డి, సత్యప్రసాద్, మణికుమార్, ద్రోణాదుల వెంకట్రావు, సత్యనారాయణ, బాబూరావు, నల్లూరు రవికుమార్, కొండలరావు, తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణంలో వందలాది మొక్కలు నాటి సంరక్షణ చేయడం ప్రారంభించామని వారు తెలిపారు. 1976 నుండి తమ స్నేహం కొనసాగిస్తున్నామన్నారు. తమ బృంద సభ్యుడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తల్లిబోయిన మురళీకృష్ణ సూచన మేరకు గత కొన్ని వారాలుగా ప్రతి ఆదివారం తాము చదివిన విశ్వోదయ ప్రాంగణంలో మొక్కలు నాటి సంరక్షణ చేపడుతున్నామన్నారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేసిన మురళీకృష్ణ పెన్నా నది తీరంలో విద్యార్థుల చేత వందలాది మొక్కలు నాటించారన్నారు. అతని స్ఫూర్తితో అమ్మ పేరుతో ఒక మొక్క నాటమన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక నుంచి తమ మిత్ర బృందంలోని సభ్యుల పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భాలలో కూడా మొక్కలు నాటుతామన్నారు. జవహర్ భారతి కళాశాలలో తమ సహచర మిత్రుడు విద్యార్థి నాయకుడు,ప్రస్తుత కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కావలి పట్టణంలో 31 వేల మొక్కలు పెంచాలన్న సంకల్పానికి మద్దతుగా నిలుస్తామన్నారు. వేప, కానుగ, రావి, గంగిరేణి లాంటి స్వదేశీ మొక్కలు, ఇతర పండ్ల మొక్కలు లాంటివి ఆక్సిజన్ పంచడంతో పాటు పక్షుల ఆవాసాలు ఏర్పర్చుకోవడానికి వుండే వాటినే పెంచాలన్నారు. విషాన్ని వెదజల్లే విదేశీ మొక్కలనే నిషేధించాలన్నారు.

## సోమిరెడ్డి చేసిన ఆరోపణలు



**మనుబోలు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** మండలంలోని అక్కంపేట గ్రామంలో దేవాన్ష్‌ఇన్‌ఫ్రా కంపెనీ పేరుతో రూ.5.90కోట్ల రూపాయలు ఇరిగేషన్ పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆ గ్రామ మాజీ సర్పంచ్ కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఖండించారు. జూలై 31వ తేదీ సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డి గ్రామానికి వచ్చి ఎలాంటి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం పట్ల కిరణ్‌కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని తాను ఆదర్శంగా తీసుకోవాలన్న నిర్ణయాన్ని ఆయన తనపై చేసిన నిందలు సబబు కాదని హితవు చెప్పారు. ఆదివారం సాయంత్రం అక్కంపేట గ్రామంలో తన అనుచరులతో కలిసి ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. దేవాన్ష్ ఇన్‌ఫ్రా కంపెనీ అందరి కోసం ఏర్పాటు చేసినదని అని తెలిపారు. క్లాస్ త్రీ కాంట్రాక్టు కంపెనీ అని, ఇందులో రూ.50లక్షలకు మించి పని చేయడం కుదరదని కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కేవలం గ్రామానికి మౌలిక వసతుల కోసం గ్రామంలో ఉత్తర, తూర్పు డొంక పనులు మాత్రమే రూ.53లక్షలు చేశానని తెలిపారు. ఈ కంపెనీ నుండి మండలంలో హరగోపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, గోపిరెడ్డి, జడ్పీ సురేంద్ర రెడ్డి, వివిధ పనులు చేసుకున్నారని ఇవి ప్యాకేజీ వర్క్‌లని రూ.66లక్షలు పనులు చేసి బిల్లులు చేశారని కిరణ్‌రెడ్డి వివరించారు. ఓఎన్‌బీఎం పనుల్లో 2021 కు సంబంధించి ఇంత వరకు బిల్లులు రాలేదని కోర్టుల చుట్టు బిల్లులు కోసం తిరుగుతున్నామని కిరణ్‌రెడ్డి వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సోమిరెడ్డి మధ్య తరచు వస్తున్న మాటల యుద్ధం వల్ల అక్కంపేట గ్రామంలో ఇరిగేషన్ పనులపైన సోమిరెడ్డి అవకతవకలు జరిగాయని ఆరోపించడం ఏ మాత్రం సమంజసం కాదని ప్రశ్నించారు. తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ పెడితే హైకోర్టులో ఉన్న విషయం మరిచిపోయి పార్టీ నాయకులు దాని బాధ్యత అప్పగించడం సోమిరెడ్డికి తగున అని ప్రశ్నించారు. గ్రామంలో యూపీ స్కూల్‌ను హైస్కూల్‌గా మార్చి రూ.1.73కోట్లకు గాను కేవలం రూ.33 లక్షలు మాత్రమే మంజూరు అయ్యాయని, మిగతా అమౌంట్ ఇంత వరకు బిల్లులు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు కాకాణి మధ్య తాను పార్టీలో ఉన్నప్పుడు ఏ చిన్న వర్క్ గాని, చిన్న లబ్ది గాని పొందలేదని కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. హైస్కూల్‌లో గ్రావెల్ తోలితే రూ.5లక్షలు నామినేషన్ పనులు పెట్టి నిధులు విడుదల చేయలేకపోయాడని కిరణ్ తెలిపారు. వడ్లపూడి ఎంపీటీసీ అడిగితే గోవర్ధన్‌రెడ్డి నిరాకరించాడని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఎప్పుడొచ్చిన అట్టహాసంగా స్వాగతం పలికి కనీసం తనకు గుర్తింపు లేదని అలాంటి వ్యక్తి దగ్గర తాను బినామి అని ఆరోపణలు చేయడం సోమిరెడ్డికి తగదని అన్నారు. కనీసం అక్కంపేటలో టీడీపీకి మెజార్టీ రాలేదని తెలిపారు. ఏడు సంవత్సరాలు సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేశానని కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాపై కేసు బనాయించాడని, గ్రామంలో వాటర్ ప్లాంట్ మూసేసిన అధికారులు ఇంత వరకు కౌంటర్ దాఖలు చేయలేదని కిరణ్ తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నీరు– చెట్టు కింద టీడీపీ హయాంలో అవకతవకలు జరిగాయని ఈ సందర్భంగా కిరణ్ విమర్శించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లాంటి వ్యక్తి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం భాదేస్తుందని, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారుల ద్వారా విచారణ జరిపించుకోవాలని ఆయన సూచించారు. లోటస్ కంపెనీ మాల్యాద్రిరెడ్డిది టెండర్ ద్వారా చేసిన పనులు, దేవాన్స్ కంపెనీ ద్వారా చేసిన బిల్లుల గురించి బేషరతుగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆయన అనుచరులు దండు అమర్‌నాథ్‌రెడ్డి, అంబటి శ్రీనివాసులురెడ్డి, పూండ్ల శ్రీహరిరెడ్డి, అంబటి శేషిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలయ్య, గిద్దంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవివేక డిగ్రీ కాలేజీలో మెగా జబ్ మేళా



**కందుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పట్టణంలోని ఓవీ రోడ్డులో ఉన్న బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల శ్రీ వేవిక డిగ్రీ కాలేజీలో ఆదివారం పలు కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. టెక్ మహీంద్రా, సదర్లాండ్, టెలి ఫెర్ఫార్మెన్స్, మొదలగు కంపెనీల మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ కందుకూరు వంటి గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థులకు కాకుండా కందుకూరు చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీ, విద్యార్థులకు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలలో డిగ్రీ, బీటెక్ చదివిన విద్యార్థినీ, విద్యార్థులు 156 మంది పాల్గొనగా వారిలో నైపుణ్యత కలిగిన విద్యార్థులను జీడీ మరియు హెచ్‌ఆర్ రౌండ్స్ నిర్వహించి తద్వారా54 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జీ శ్రీనివాసులు, మహేష్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోలహలంగా స్నేహితుల దినోత్స వేడుకలు



**కలువాయి ఆగష్టు 4 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలోని బజారు వీధిలోని కళ్యాణ మండపం నందు లలితాపారాయణ బృందం సభ్యులుతోపాటు పలువురు మహిళలు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్బంగా వేడుకలను కోలహలంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్‌చేసి అందరు స్వీట్లు తినిపించు కున్నారు .స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటు కోలహలంగా వేడుకలు నిర్వహించారు.అన్ని బంధాల కన్నా స్నేహ బంధం ఆత్మీయతకు నిర్వచనమని అన్నారు.ఈ సందర్బంగా పలువురు వ్యాఖ్యానించారు.

## సర్పంచ్ పై కేసు నమోదు

**విడవలూరు,ఆగష్టు 4 ,ప్రభాతవార్త:** మండలం చౌకచర్ల గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ అరగల వినోద్ పొట్లూరు సుధాకర్ పై దాడి చేసిన సంఘటనలో సర్పంచ్ పై స్థానిక స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా స్థానిక ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేశారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**విడవలూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:** విడవలూరు గ్రామదేవతగా వెలసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి ఉదయం అర్చనలు,అభిషేకాలు వైభవంగా చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అదే విధంగా రాత్రి అమ్మవారికి పూలంగి సేవ కార్యక్రమం ఘనంగా చేశారు.అనంతరం భక్త మండలి భజన బృందం వాళ్ళ భక్తి గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## ఘనంగా బాలచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు




**వింజమూరు, ఆగస్ట్4, ప్రభాతవార్త :** వింజమూరు బిసి కాలనీలో వేంచేసియున్న బాలచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బహుళ ఆషాడమాస పర్వదినం అమ్మవారి జయంతి సందర్భంగా విశిష్ట పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధరకాల పూలతో అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు , ధూపదీపనైవేద్యాలను భక్తులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసికాలనీ భక్తబృందం , ఆలయ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

## వసతిగృహ సలహాసంఘ సమావేశం



వింజమూరు, ఆగస్ట్4, ప్రభాతవార్త : వింజమూరులోని ఎమ్మెల్యే కాకార్ల సురేష్ కార్యాలయంలో వసతిగృ సలహాసంఘ సమావేశాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గంలోని వసతి గృహ ప్రవేశానికి చేసుకున్న దరఖాస్తు వివరాలను వసతిగృహ సంక్షేమాధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ వసతిగృహ ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న 284 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఎబిసిడబ్ల్యు సుధాకర్ తెలిపారు. ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని వసతిగృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## సంఘ సేవకునికి ఘన సన్మానం



కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : కోవూరుకు చెందిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదానం, నేత్రదానం వంటి విషయాల్లో ప్రత్యేక చొరవ తీసుకుని సమాజంలో మంచి పేరు తెచ్చుకున్నారు. అదేవిధంగా అనాథ శవాలకు కర్మకాండలు నిర్వహించి పోలీస్ శాఖతో పాటు ఇతర అధికారుల్లో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ మేరకు సురేష్‌రెడ్డిని విజయవాడలో ఉన్న ఉన్నం చారిటీస్ సంస్థ ప్రతినిధి నరసింహారావు, తదితరులు కోవూరుకు వచ్చి సురేష్‌రెడ్డిని జ్ఞాపికతో పాటు శాలువా కప్పి సన్మానించారు. ఇప్పటికే ఉన్నం చారిటీస్ సంస్థ విజయవాడ పరిసర ప్రాంతాల్లో వేలాది మంది పేదవారికి సొంత నిధులతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి అక్కడ ప్రజల్లో మంచి మన్ననలు పొందారు. అటువంటి సంస్థ కోవూరుకు వచ్చి తనను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. సురేష్‌రెడ్డిని ఉన్నం చారిటీస్ సంస్థ సన్మానించడం పట్ల బంధుమిత్రులు, స్నేహితులు ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.

## కోవూరు తహసీల్దార్‌గా.. తహసీల్దార్ నిర్మలానంద బాబా



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కోవూరు మండల నూతన తహసీల్దార్‌గా నిర్మలానంద బాబాను నియమిస్తూ ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల్లో భాగంగా గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లు వారి వారి సొంత జిల్లాలకు వెళ్లిపోయారు. అక్కడ ఉన్న మన జిల్లాకు చెందిన తహసీల్దార్లు ఇటీవల జిల్లాకు రావడం జరిగింది. ఈ నేపథ్యంలో కోవూరు తహసీల్దార్‌గా నిర్మలానంద బాబా నియమితులయ్యారు.

## స్నేహితుల దినత్సోవం సందర్బంగా వాకర్స్ ఆత్మీయసమావేశం




**నెల్లూరు, ఆగస్టు4 ప్రభాతవార్త-విద్య** స్నేహితుల దినత్సోవాన్ని పురస్కరించుకుని ఏసీసుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేసన్ మాజీ అధ్యక్షుల బాసం శేషగిరిరావు ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని స్దానిక కిలారి తిరుపతి నాయుదు కళ్యాణమండపంలో స్టేడియంలోని అన్నీ వాకర్స్ అసోసియషన్ సభ్యుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా బాసం శేషగిరిరావు మాట్లాడుతు1998 నుండితాను స్టేడియంకు రావటం ప్రారంబించానని, అప్పటి వాకర్స్ అందరూ మిత్రులుగా మారారని అమ అనుభందానికి నేటితో 25 సంవత్సరాలుపూర్తి అయిందన్నారు. ఈ గుర్తుగా నేడు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. తాను అడుగకుండానే అసోసియేషన్‌లో తమకు సముచితస్దానాలను అందిస్తూ వచ్చారని, తాను పదవుల్లో ఉన్నంత కాలం వాకర్స్‌కు అభివృద్దికి శక్తివంచన లేకుండా కృషిచేశామని పేర్కొన్నారు. అనంతరం వాకర్స్ సభ్యులు శేషగిరిరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిలారి తిరుపతి నాయుడు, అసోసియేషన్ అధ్యక్షులు డిఏ రామారావు, డివి.సుబ్బరాజు, ఎస్ .భక్తవత్సల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అంకిరెడ్డి, రాఘవేంద్రశెట్టి, రవిచంద్ర, వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, రామానాయుడు, బలరాంనాయుడు, సురేంద్ర బాబు, రమణారెడ్డి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన తటవర్తి



కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త ఈ నెల 18వ తేది కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో జరగనున్న కావలి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖఅతిధిగా విచ్చేయాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆహ్వానించారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం బాధ్యులతో కావలి ముసునూరులోని కావ్య నివాసానికి తటవర్తి వెళ్లారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆహ్వానపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు.

## వైభవంగా బాల చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**సంగం ఆగష్టు 4 ప్రభాతవార్త** సంగం కొత్తూరులోని బాల చౌడేశ్వరీ దేవి అమ్మవారి సన్నిధిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా కడవబాణం కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని సుగంధ పరిమళ పుష్పాలతో అత్యంత సుంద రంగా అలంకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా సుమంచి సుగుణమ్మ జ్ఞాపకార్ద భర్త సుకమంచి దశయ్య ,కుమారుడు బాస్కర్ వ్యవహారించారు.

## అందరూ చిన్నారి దివిజలా చిన్నతనం నుండి పారిశుద్యంపై శ్రద్ద చూపాలి



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగర పాలక పంచాయితీలో వేకోజామున మున్సి ఫల్ ట్రాక్టర్ వద్దకు చెత్తను తీసుకొని వచ్చి అంకుల్ చెత్త తీసుకోండి అని చెప్పడంతో ఆ సమయంలో అక్కడే వున్న కమీషనర్ రమణబాబు ఆపాపను చూసి మురిసిపోయాడు. ఆదివారం కమీషనర్ స్వయంగా చిన్నారి దివిజ ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందజేసి ఆ పాపను పొగడతలతో ముంచెత్తాడు. ప్రజ లందరు అవగాహనతో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సి ఫల్ వాహనానికి అందించాలని ఆయన కోరారు.

## చెత్త రహిత నగరంగా బుచ్చిని తీర్చిదిద్దుదాం కమీషనర్



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ సిబ్బందితో కలిసి నగర కమీషనర్ రమణబాబు వేకోజామున చాయ్ చమక్కు అనిపించాడు. కార్మికు ల్లోతో కలిసి చేత సేకరణ కార్యక్రమంలో పాల్గోన్న ఆయన వారికి మెళుకువలు నేర్పించాడు. అందరు కలిసి కట్టుగా అంకితభావంతో పనిచేయాలని అన్నారు. బుచ్చి నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చి దిద్దుదామని ఆయన పిలుపు నిచ్చారు. సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచకలిగేది పారిశుద్య కార్మికులేనని వారిని ప్రశంసించారు. పారిశుద్య కార్మికులు తప్పకుండా యూనిఫాం ధరించి విదుల్లో పాల్గోనాలని ఆదేశించారు. పారిశుద్య కార్మికులు తప్పనిసరిగా యూనిఫాం ధరించి విదుల్లో పాల్గోనాలని అన్నారు. పారిశుద్య కార్మికులు 5.30 నిమిషాలకు మస్టర్ పూర్తి చేసుకొని విదుల్లో ఉండాలని అన్నారు. సమయపాలన తప్పక పాటించాలని అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్సు, మున్సి ఫల్ సిబ్బంది పాల్గోన్నారు.

## కనకదుర్గమ్మ పొంగళ్లలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామ దేవత కనకదుర్గమ్మ పొంగళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కొండబిట్రగుంట టిడిపి నేత రావి విజయ్‌కుమార్ ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని నియోజక వర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, కావలి టిడిపి నేతలు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, నాయుడు రాంప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, చింతం బాబుల్‌రెడ్డి, స్థానిక నేతలు రమేష్‌రెడ్డి, పాలకీర్తి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లరెడ్డి, బసిరెడ్డి, వాకా మహేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బుడ్డి డ్రైన్ వద్ద అక్రమ తవ్వకాలు పరిశీలించిన సోమిరెడ్డి



**ముత్తుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త** మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలో రంగాచారుల కండ్రిగ వద్ద ఉన్న బుడ్డి ట్రైన్‌లో అక్రమంగా మట్టి తరలింపు జరిగిందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకోవడంతో ఆదివారం ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఇంత లోతు మట్టి పెట్టడం వల్ల, ప్రమాదాల సంభవిస్తాయని ఎవరు పర్మిషన్ ఇస్తే ఈ మట్టి ఎత్తారని ఆ విషయాన్ని అధికారులుతో విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదురు రామ్మోహన్ రెడ్డి దాసరి శివప్రసాద్, మోహన్ రెడ్డి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యాష్ పాండ్ బూడిద.. ఉప్పునీరు ప్రవహించిన పొలాలకు పరిహారం అందించాలి




**ముత్తుకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త** యాష్ పాండ్ బూడిద.. ఉప్పు నీరు ప్రవహించిన పొలాలకు సంబంధించి శాస్త్రీయంగా లెక్క కట్టి పరిహారం అందజేయాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేసారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం జెన్కో యాష్ పాండ్ కట్ట తెగిపోయిన ప్రాంతాన్ని బూడిద నీరు ప్రవహించిన పంటపొలాలను వైసిపి మండల అధ్యక్షుడు మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్ పలువురు వైసిపి నాయకులు రైతులతో కలిసి కాకాణి పరిశీలించారు. కట్ట తెగిపోవడానికి గల కారణాలను ఆయన జెన్కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జెన్కో యాష్ పాండే ఘటన పై విచారణ జరపాలని కోరారు. సిల్ట్ తియ్యక పోవడంతో వత్తిడి ఎక్కువ అయ్యి యాష్ పాండ్ బండ్ తెగిపోయిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని కాకాణి కోరారు. నాయకులు రామ్మోహన్ రెడ్డి, కోటా రెడ్డి, పుట్టయ్య తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### - పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి



**ఇందుకూరుపేట, ఆగష్టు 4, ప్రభాతవార్త** యువత క్రీడల్లో రాణించాలని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఎంకే ఆర్ హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగుతున్న పముజుల శ్రీనివాసులు వమాలక్ష్మమ్మ స్మారక 11వ రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీల ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పురుషుల విభాగంలో నెల్లూరు ప్రకాశం జిల్లాల జట్లు తలపడ్డాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో నెల్లూరు జట్టుపై ప్రకాశం జిల్లా ఒక పాయింట్‌తో విజయం సాధించింది. అదే విధంగా మహిళల విభాగంలో కృష్ణా, విజయనగరం జట్లు తలపడ్డాయి. విజయనగరం జట్టు విజయం సాధించింది. నిర్వాహకులు పముజుల రవి, దాసరి అజయ్‌లను పార్లమెంటు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, పవన్‌రెడ్డి, కైలాసం ఆదిశేషారెడ్డి, అవ్వారు ఏడుకొండలు, పీఎల్ రావు, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ సుభిక్షం కొరకే అమావస్యపూజలు



**కలువాయి ఆగష్టు 4 ప్రభాతవార్త** గ్రామం సుభిక్షం కొరకు గ్రామంలో సర్వదో షాలు, సర్వ రోగాలు నివారణార్థం శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్దానం నందుప్రతి మాసం అమావస్య నాడు దేవి మూలమంత్ర హోమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారులు పునాగాని కలువాయమ్మ, పామూరు హరి సభ్యులు తెలిపారు. ఆదివారం అమావస్య సందర్బంగా కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ సన్నిధి నందు దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమాలలో భాగంగా శ్రీ మహాగణపతి ,లక్ష్మీనారాయణ, శ్రీ మహాలక్ష్మీ, నవగ్రహ, త్రయంబక, గ్రామ దేవత, మూల మంత్ర హోమాలను నిర్వహించారు. అనంతరం యజ్ఞేశ్వేరునికి వస్త్ర పూర్ణాహుతిని ఉభయకర్తలు సమర్పించారు. గ్రామ దేవత కలువాయమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గోన్న భక్తులు హోమ సమగ్రిని హోమం నందు సమర్పించి దర్శించుకున్నారు. ప్రత్యేకించి ఆదివారం అమావస్యకావడంతో భక్తులు వారి సంకల్పాలు సిద్దించాలని విఘ్నేశ్వరుడ్ని, గ్రామశక్తిని వేడుకుంటు మొక్కులు తీర్చుకున్నారు. ఆదిశక్తి నామసర్పణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు ఆలయ నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చెన్నూరు విజయబాస్కర్‌రెడ్డి, పర్వత వర్ధిని, కాకాణి రాఘవరెడ్డి, విరజాక్షి, ఇండియాల ఏడుకొండలు, ప్రమీలాక్షి, కొలపర్తి సురేష్, రజిని , వెంకటేష్, అమరా సురేంద్రబాబు, రాజేశ్వరీ, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## దోమల నివారణకు చర్యలు, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీలో దోమల నివారణకు కమీషనర్ రమణబాబు చర్యలు చేపట్టారు. శాంతినగర్ ఏరియాలో గుడిపల్లి కాలువ, పెద్దకాలువలో క్లీనింగ్‌చేసి ఆయిల్‌బాల్స్ ను తన సిబ్బంది చేత వేయించారు. అదే విధంగా శాంతి నగర్ ఏరియాలో శానిట షన్ స్పెషల్ డ్రైవ్‌లో కమీషనర్ పాల్గోని రొడ్డుపైన చెత్త వేయకుండా ట్రాక్టర్‌కి అందించమని గాంధీనగర్ ప్రజలను కోరారు.

## ట్రాపిక్ పై దృష్టి సారించిన సిఐ హైమారావ్



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో ఆటోలు అడ్డదిడ్డంగా పెట్టి కనీసం పాద చారుల రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందిగా ఉన్నింది. ఈవిషయంపై వెంటనే సిఐ హైమారావ్ దృష్టి పెట్టారు. ఆదివారం చెన్నూరురోడ్డు, ముంబాయి రహదారిలో ట్రాపిక్‌ను క్రమ బద్దీకరించారు. ఆటో వాలలకు ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. ట్రాపిక్‌కి అడ్డంగా ఆటోలు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా రోడ్లపైన ఇష్టాను సారంగా వాహనాలు పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. రోడ్డు మార్జిన్ తరువాత వాహనాలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పనిచేయని వాటర్ ప్యూరిఫైర్ మిషన్..

### అవస్థల్లో రోగులు, బాలికలు




**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** గతంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన హరినారాయణన్ సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా లక్షలాది రూపాయలు వ్యయం చేసి కోవూరు మండలంలోని బీసీ బాలికల వసతి గృహానికి , కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెండు వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌లను గతంలో అందజేశారు. ఇవి ఏర్పాటు చేసిన కొద్ది దినాలపై మరమ్మతులకు గురయ్యాయి. వీరు సంబంధిత కంపెనీకి సమాచారం ఇచ్చినా వారు ఆశించిన మేర స్పందిస్తున్న దాఖలాలు లేవు. ఆస్పత్రి వైద్యులే తమ నిధులతో మరమ్మతులు చేయించినా మరలా అవి మరమ్మతులకు గురయ్యాయి. అదేవిధంగా బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసినవాటర్ ప్యూరిఫైర్ మిషన్ మరమ్మతులకు గురి కావడంతో సంబంధిత సంక్షేమాధికారిణి వేలాది రైపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేయించింది. అయినా కూడా అవి పనిచేసిన దాఖలాలు లేవు. ఆస్పత్రిలోని రోగులకు, వసతి గృహంలోని బాలికలకు సురక్షిత నీరు ఇవ్వాలని ఉద్దేశంతో వారికి ఈ ప్యూరిఫైర్ మిషన్ ద్వారా నీరు ఇవ్వాలని ఉద్దేశంతో అప్పటి జిల్లా కలెక్టర్ సీఎస్‌ఆర్ నిధుల కింద వీటిని సమకూర్చారు. ప్రస్తుతం ఈ రెండు మిషన్లు పనిచేస్తున్న దాఖలాలు లేవు. దీంతో బీసీ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు శుద్ధి చేసిన నీరు అందిస్తామన్న సంబంధిత అధికారులు, పాలకుల మాటలు ఆచరణలో విఫలమవుతున్నాయి. ఫలితంగా బోరు నుంచి వచ్చే నీరే తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాత్రం రోజుకు 200 నుంచి 300 రూపాయలు ఖర్చు పెట్టి బయట నుంచి వాటర్ క్యాన్‌లు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ రెండు ప్యూరిఫైర్ మిషన్‌లను మరమ్మతులు చేయించి ఆచరణలోకి తెచ్చేలా చొరవ తీసుకోవాలని ఆస్పత్రికి వచ్చే రోగులు, బాలికలు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చొరవ.. మురికి కాలువలకు మోక్షం



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** గతంలోని పాలకులు హామీలు ఇచ్చారే తప్ప ఆశించిన మేర వాటిని అమలు చేసిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గతంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా కోవూరులో పలు మురికి కాలువలను పరిశీలించి తాము అధికారంలోకి రాగానే వీటికి పూర్వవైభవం తెస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన హామీకి కట్టుబడి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తమ వీపీఆర్ ఫౌండేషన్ సొంత నిధులతో 25 లక్షల వ్యయంతో ప్రొక్లెయిన్ కొరుగోలు చేసి కోవూరులోని మురికి కాలువలను బాగు చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఇటీవల ఈ ప్రొక్లెయిన్‌కు సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి మురికి కాలువలను బాగు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. కోవూరులో ప్రధానంగా దుంపల కాలువ పూర్తిగా ఆక్రమణలకు గురి కావడమే కాకుండా పలు చోట్ల నీరు పారేందుకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రొక్లెయిన్ ద్వారా ఈ దుంపల కాలువకు పూర్వరూపం వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఎమ్మెల్యే చెప్పారంటే.. చేస్తారు అనే నానుడి కోవూరు ప్రజానీకంలో బలంగా నాటుకుంది. ఇటీవల కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినులకు విద్యుత్ సరఫరా పోయినప్పుడు తమకు ఇబ్బందిగా ఉందని విద్యార్థులు.. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ఆమె స్పందించి మూడు వసతి గృహాలకు బ్యాటరీలు, ఇన్వర్టర్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా తాగునీటికి సంబంధించిన బోరు మరమ్మతులకు గురి కావడంతో వెంటనే కొత్త మోటార్‌ను తమ సొంత నిధులతో ఏర్పాటు చేసి బాలికల్లో ఆనందోత్సాహాలను నింపారు. మొత్తం మీద కోవూరును రోల్‌మోడల్‌గా చేయాలనే ఎమ్మెల్యే తపన , ఆశయాలు అమలయ్యేలా ఆమె చర్యలు తీసుకోవడం ఇటు ప్రజల్లోనూ, అటు నేతల్లోనూ ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

